## క్లుప్తంగా

### సిరిసిల్ల డిపోను సందర్శించిన కుష్రోస్ షా ఖాన్



కుష్రోస్ షా ఖాన్‌తో ఆర్టీసీ అధికారులు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోస్ షా ఖాన్ బుధవారం సిరిసిల్ల డిపోను సందర్శించారు. డిపో మేనేజర్ ప్రకాశ్‌రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ ఆర్ఎం( ఓ) భూపతి రెడ్డి, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, ఆఫీస్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న ఎస్సై అశోక్

రుద్రంగి: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం లభిస్తుందని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. ఫిట్‌నెస్ ఫ్రిక్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్లబ్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు అవగాహన



నర్సక్కపేటలో మిరపతోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్, అధికారులు

ఇల్లంతకుంట : వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని నర్సక్కపేట గ్రామ పంచాయతీలో బుధవారం ఏరువాక కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిరపపంటలోనల్ల తామర పురుగుల నివారణకు ఎకరానికి నలభై నీలిరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ చలికి నారుమడులను రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, రైతులు పాల్గొన్నారు.

### బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే



మాట్లాడుతున్న చక్రధర్‌రెడ్డి

ముస్తాబాద్: కేంద్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. చలో రాజ్‌భవన్‌లో బుధవారం పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అ దానీతో తెలంగాణలో గత బీఆర్ఎస్ చేసుకున్న ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీల అమలు, ధరణి రద్దు వంటి ప్రజా ఉపయోగ పనులను ప్రభుత్వం చేస్తోందన్నారు.

వేములవాడ: అమెరికాలో అదానీపై నమోదైన కేసులలో జేపీసీ విచారణ, మణిపూర్‌లో మోడీ పర్యటించకపోవడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో వేములవాడకు చెందిన కాంగ్రెస్ నాయకులు తూం మధు, ఖమ్మం గణేశ్‌లు బుధవారం పాల్గొన్నారు.

### బస్సు సౌకర్యం కల్పించాలి

వీర్నపల్లి: మారుమూల గ్రామీణ ప్రజలకు హైదరాబాద్ వెళ్లేందుకు బస్సుల సౌకర్యం కల్పించాలని రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, కాంగ్రెస్ నాయకులు మానువాడ భూమయ్య అన్నారు. బుధవారం ఆర్టీసీ కరీంనగర్ ఈడీ ఖుస్రో షాఖాన్‌ను జిల్లాలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపో బస్సులను (హైదరాబాద్, సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గర్జనపల్లి మీదుగా మద్దిమల్ల) వరకు నడపాలని, కోరుట్ల డిపో బస్సును అడవి పదిర, ఎర్రగడ్డ మీదుగా, మద్దిమల్ల వరకు నడిచే వేములవాడ డిపో బస్సును వీర్నపల్లి మండల కేంద్రం వరకు బస్సులు నడపాలన్నారు. కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజు, రీజినల్ డిప్యూటీ ఆర్.ఎం, భూపతి రెడ్డి, పర్సనల్ మెయింటనెన్స్ మేనేజర్ సత్యనారాయణ, సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాశ్ రావు, కంట్రోలర్ ఎల్. రాంరెడ్డి నాయక్ , తిరుపతి నాయక్, గజ్జెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### పశుగ్రాసం దగ్ధం

వేములవాడఅర్బన్: పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో రైతు నర్సయ్య చెందిన గడ్డి కట్టలకు విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైంది. నర్సయ్యను ఆదుకోవాలని సీపీఐ నాయకులు కదారి రాములు కోరారు.

# ఏళ్లుగా అసంపూర్తిగానే..

- నత్తనడకన స్వశక్తి భవన నిర్మాణ పనులు
- గడువులోపు నిర్మించకపోవడంతో పెరిగిన అంచనాలు
- ఇప్పటికే రూ.33 లక్షలు కేటాయింపు
- అదనంగా రూ.10లక్షలు అంచనా



చందుర్తిలో అసంపూర్తిగా స్వశక్తి భవనం

చందుర్తి: మండలంలో స్వశక్తి సంఘాల మహిళల సమావేశానికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.25లక్షలు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో భవన నిర్మాణం పదేళ్లుగా అసంపూర్తిగానే మిగిలింది. గడువులోపు పనులు పూర్తికాకపోవడంతో అంచనాలు పెంచి 2021లో మరో రూ.8లక్షలు కేటాయించినా పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

**పదేళ్ల గడిచినా**

మండలకేంద్రంలోని ప్రగతి మండల సమైక్య కేంద్రం సభ్యుల కోసం ప్రభుత్వం ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి 2014లో రూ.25లక్షలతో భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులే ఈ పనులు చేయించే బాధ్యత తీసుకున్నారు. గడువులోపు పనులు పూర్తిచేయకపోవడంతో పాటు ఇంజినీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్‌ను పెంచి పనులు పూర్తిచేసేందుకు నిధులు సరిపోవడం లేదని నిలిపివేశారు. మహిళా సంఘాల ఒత్తిడితో అధికారులు భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అదనంగా మరో రూ.8లక్షలను మంజూరు చేయించుకున్నారు. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు.

**సమావేశాలకు తిప్పలు**

మండలంలోని 19 గ్రామాల్లో 30 గ్రామైక్య సంఘాలు 752 సంఘాలు ఉండగా వీటిలో 8,302 మంది సభ్యులు ఉన్నారు. గ్రామాల్లోని 30 గ్రామైక్య సంఘాల్లోని ఇద్దరు సభ్యులతో ప్రతినెలలో రెండుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రతి సమావేశంలో 50 మందికి పైగా సభ్యులు ఉండడంతో మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సమావేశానికి కావాల్సిన సమావేశ మందిరంలో లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే భవనాన్ని పూర్తి చేయాలని మండల ప్రజాప్రతినిధులను మహిళలు కోరినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

**ప్రజాప్రతినిధే కాంట్రాక్టర్ కావడంతోనే..**

జిల్లాలో చందుర్తి స్వశక్తి భవనంతో పాటు కోనరావుపేట, బోయినపల్లి మండలాల్లో రూ.25లక్షలతో ఈ భవనాన్ని పూర్తిచేయగా, ఇక్కడ మాత్రం అప్పటి ఎంపీపీ భవన నిర్మాణానికి కాంట్రాక్టర్ కావడంతో గడువులోపు పూర్తి చేయకుండా తన రాజకీయ పలుకుబడితో అంచనాలు పెంచి అదనపు నిధులు మంజూరు చేయించుకున్నా పనులు పూర్తికాలేదు. మండలకేంద్రంలో భవనం లేక సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు తిప్పలు పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### ఇబ్బంది పడుతున్నాం



మండలంలో సమావేశానికి వెళ్తే ఐకేపీ కార్యాలయంలో ఇరుకు గదిలో కూర్చుండాల్సి వస్తోంది. సమావేశంలో మేడం, సార్లు ఏదైనా విషయాన్ని చెబితే కూర్చునేందుకు ఇబ్బంది పడుతూ మధ్యలోనే వెళ్లిపోతున్నారు. ప్రతి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని చెబుతున్నారు.

– విజయ, స్వశక్తి సంఘం సభ్యురాలు, బందపల్లి

### పనులు పూర్తి చేయాలి



మండలకేంద్రంలో నిర్మిస్తున్న స్వశక్తి భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి. ఐకేపీ కార్యాలయంలో సమావేశానికి కావాల్సినంత స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తే కష్టాలు తీరుతాయి.

– మల్యాల సునీత, మండల సమాఖ్య అధ్యక్షురాలు, చందుర్తి

### ప్రతిపాదనలు పంపాం



స్వశక్తి భవన నిర్మాణానికి కేటాయించిన రూ.25లక్షలు సరిపోక భవన నిర్మాణం నిలిచిపోయింది. అదనంగా రూ.8లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో పనులు పూర్తికాలేదు. మరో రూ.10లక్షల అంచనాలతో ప్రభుత్వానికి నివేదిక పంపాం. నిధులు మంజూరైతే పనులు పూర్తిచేస్తాం.

– వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ, చందుర్తి

## 'విప్'ను విమర్శించడం సరికాదు



మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు నియోజకవర్గంలో జరుగుతున్న పనులను చూసి మాట్లాడాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఉద్దేశించి వేములవాడలో అభివృద్ధి కనిపించడం లేదని అనడం సరికాదన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేస్తున్న ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, నాయకులు చేపూరి గంగాధర్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, అజీమ్, నరసింహచారి, రమేశ్ రెడ్డి మంగలిపల్లి శంకర్, సదానందం, శ్రీనివాస్, రవీందర్, దేవరాజు యాస భాస్కర్, దండెం అశోక్, బోయిని లింబయ్య, తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తులు చేసుకోవాలి

సిరిసిల్లకల్చరల్: జిల్లాలోని మైనారిటీ మహిళలు కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అభివృద్ధి అధికారి ఆర్‌పీ రాధాబాయి ఒక ప్రకటనలో కోరారు. 18 నుంచి 35 ఏళ్లలోపు మహిళలు ఓటర్ ఐడీ కార్డు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, రూ.2 లక్షలల్లోపు ఆదాయ ధ్రువపత్రంతో అర్హులైన ముస్లిం, సిక్కులు, జైన సామాజిక వర్గానికి చెందిన మహిళలు ఈనెల 31లోపు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ తీసుకుని ఉండాలన్నారు. దరఖాస్తులను కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99499 10328 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

### సీపీఐ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న కదారి రాములు

వేములవాడఅర్బన్: వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇన్‌చార్జి కదారి రాములు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెడుతామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గాజుల పోశెట్టి, శ్రీరాములు, నర్సయ్య, దేవరాజు, మల్లేశం తదితరులున్నారు.

### విద్యార్థులకు అభినందన

సిరిసిల్ల ఎడ్యుకేషన్: మున్సిపల్ పరిధిలోని రంగినేని ట్రస్ట్‌లో ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్, ప్రముఖ కవులు గరిపెల్లి అశోక్, జూకంటి జగన్నాథం, మద్దికుంట లక్ష్మణ్, పెద్దింటి అశోక్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించిన కథల తోట పుస్తకంలో కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల విద్యార్థులు జలేందర్, అఖిల, సహస్రిక, సందీప్, ప్రసన్న రాసిన కథలకు చోటు లభించిందని ప్రధానోపాధ్యాయుడు దాసరి రవీందర్ అన్నారు. కథలు రాసిన విద్యార్థులను బుధవారం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోవిందరావు, శ్రీహరి, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

### కాలువ నీటి కోసం ఒకరికొకరు దాడి

చందుర్తి: కాలువ నీటి కోసం ఒకరికొకరు దాడి చేసుకోగా ఇద్దరు గాయపడిన ఘటన మండలంలోని ఎన్గల్‌లో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం మారుపాక నర్సయ్య, నెరెల్ల రాజేశంకు పొలం వద్ద ఎల్లంపల్లి కాలువ ద్వారా నీరు వస్తోంది. ఆ నీటి కోసం ఇద్దరికి వివాదం తలెత్తింది. దీంతో ఒకరికొకరు దాడి చేసుకోవడంతో ఇరువురికి గాయాలయ్యాయి. మారుపాక నర్సయ్యకు తలకు తీవ్ర గాయాలుకాగా 108లో ఆస్పత్రికి తరలించారు. కాగా ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. కాగా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కేసులు నమోదు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

### సంక్షిప్త వార్తలు

**● సింగిల్‌విండో ఇన్‌చార్జి చైర్మన్‌గా రాజేశం**

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ సింగిల్‌విండో ఇన్‌చార్జి చైర్మన్‌గా వైస్ చైర్మన్ మెరుగు రాజేశం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ తన్నీరు బాపురావు అమెరికా వెళ్లగా, వైస్ చైర్మన్ రాజేశంకు చైర్మన్ బాధ్యతలను అప్పగించారు. ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేశంకు డైరెక్టర్లు కట్ట బాపురావు, గన్నె నర్సింలు, వెంకట్ రెడ్డి, సీఈవో కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

**● మూడు ఎల్‌వోసీలు మంజూరు**

వేములవాడ: పలువురు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ఒకేరోజు 3 ఎల్‌వోసీలు మంజూరుచేయించారు. చందుర్తి మండలం జోగాపూర్‌కు చెందిన మహమ్మద్ మన్సూర్ వైద్య చికిత్సకు రూ.2.50 లక్షలు, వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచకు చెందిన జె. శ్రీకాంత్‌కు 1.10 లక్షలు, సిరిసిల్ల పట్టణానికి చెందిన లక్ష్మిబాయ్‌కి రూ.లక్ష మంజూరుచేయించినట్లు పేర్కొన్నారు.

**● ట్రాక్టర్ సామగ్రి అపహరణ**

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌లో మంగళవారం రాత్రి దొంగలు ట్రాక్టర్ సామగ్రిని ఎత్తుకెళ్లారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మొడుసు వెంకటేశ్ అనే రైతు సత్తె పీరీల దర్గా వద్ద ఉన్న తన వ్యవసాయ పొలం దున్ని ట్రాక్టర్‌ను అక్కడే ఉంచి వచ్చాడు. ఉదయం వెంకటేశ్ పొలం దున్నేందుకు వెళ్లగా, ట్రాక్టర్ బ్యాటరీ, సెల్ఫ్ మోటారు, లివర్ పట్టీలు సుమారు రూ.25వేల విలువగల వస్తువులను ఎత్తుకెళ్లారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెంకటేశ్ తెలిపారు.

**● రైతుబీమా ఇప్పించండి**

ఎల్లారెడ్డిపేట: రాచర్ల గొల్లపల్లికి చెందిన అందె చంద్రయ్య గుండెపోటుతో ఇటీవల మృతిచెందాడు. గొల్లపల్లిలో అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ చేసేందుకు వచ్చిన సందర్భంగా కేకేతో కాంగ్రెస్ నాయకులు కలిసి చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి భార్య సుగుణ, కుమారులు సతీశ్ ప్రశాంత్ రైతుబీమా ఇప్పించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం, వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తిమ్మాపూర్ సింగిల్విండో ఉపాధ్యక్షుడు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, తదితరులున్నారు.

**● ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసు**

సిరిసిల్లక్రైం: అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వారిపై సిరిసిల్ల టౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపిన వివరాలు. కలెక్టరేట్ చౌరస్తాలో ఇసుకతో వెళ్తున్న లారీలను తనిఖీ చేయగా ఒక నంబర్ ప్లేట్‌కు బదులు మరో నంబర్ ప్లేట్ పెట్టుకుని ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. దీనికి కారణమైన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన బుద్దుల రాజేందర్, బోయినపల్లి మండలం నీలోజిపల్లికి చెందిన ఎర్ర నాగరాజు, కొదురుపాకకు చెందిన రాకం స్వాతిపై కేసు నమోదైంది. డ్రైవర్ బుద్దుల రాజేందర్‌ను రిమాండ్ చేశారు.

**● నంబర్ ప్లేట్ మార్చిన వ్యక్తిపై..**

వేములవాడఅర్బన్: వేములవాడ పరిధిలో లారీ నంబర్ మార్చి ఇసుకను తరలిస్తుండగా పోలీసులు బుధవారం పట్టుకున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన డ్రైవర్ రామ్ రతీశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. లారీ యజమాని బోయినపల్లి మండలం నీలోజిపల్లికి చెందిన భాస్కర్‌పై కేసు నమోదు చేశారు.

**● ఇసుక లారీ పట్టివేత**

వేములవాడ అర్బన్: వేములవాడ నంది కమాన్ వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. బోయినపల్లి నుంచి వెళ్తున్న ఇసుక లారీని పట్టుకొని సరైన పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

### వలసదారులతో బతుకుదెరువు

ముస్తాబాద్: తెలంగాణ పల్లెల నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లిన కార్మికుల కష్టార్జితంతో ఇక్కడి కుటుంబాలు బతుకుదెరువు సాగించాయని కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ అన్నారు. మండలకేంద్రంలో వలసదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం మాట్లాడారు. ఆర్థిక పరిస్థితులు సరిగా లేక, ఉపాధి లభించక గల్ఫ్ దేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్‌కు వెళ్లివచ్చిన వారిని ఆదుకునే చర్యలు చేపట్టిందన్నారు. గల్ఫ్‌లో మృతిచెందిన వారి కుటుంబాలకు పరిహారంగా రూ.5లక్షలు అందిస్తుందన్నారు.

### సన్మానం

కోనరావుపేట: ఇటీవల పోలీస్ ఉద్యోగాలు సాధించిన సుద్దాల గ్రామానికి చెందిన పల్లి వేణు, అలవాల అరవింద్‌ను స్థానిక నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కాశవేని మహేశ్, కర్నూకాయల మహేశ్, వంగల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### 'ఇందిరమ్మ' ఇళ్ల సర్వే

ముస్తాబాద్: మండలంలోని చీకోడులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే బుధవారం చేపట్టారు. ప్రజాపాలనలో దరఖాస్తులపై సర్వే చేపట్టామని పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ తెలిపారు. గతంలో డబుల్‌బెడ్‌రూం మంజూరైనా, తమకు ఇళ్లు రాలేదని పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డబుల్ బెడ్ రూం మంజూరైనప్పటికీ బిల్లులు రాలేదన్నారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరారు.



ముస్తాబాద్ మండలంలోని పోతుగల్‌లో పంటపొలాలకు సాగు నీరందించే ఎగువమానేరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ–18 కెనాల్ పూర్తిగా తుంగ, చెత్త, గుర్రపు డెక్కతో నిండిపోయింది. యాసంగికి నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు నీటిని విడుదల చేసినా ఆయకట్టుకు సాగునీరందడం లేదని రైతులు వాపోతున్నారు. అధికారులు కెనాల్‌ను ఈజీఎస్‌లో శుభ్రంచేయించి చివరి ఆయకట్టుకు నీరు అందించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
వంశీకృష్ణ, ఇరిగేషన్ ఏఈ, సెల్:7702208968

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

## 'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



కోనరావుపేట ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు



వీర్నపల్లి: నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు

కోనరావుపేట: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచాలని, పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 27, 28 తేదీల్లో సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శశికళకు వినతిపత్రం అందించారు. మండల గ్రామ పంచాయతీ సఫాయి కార్మికుల సంఘం అధ్యక్షుడు మల్లయ్య, మండల సఫాయి కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి బాబు, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు, బకాయిల చెల్లింపు, పర్మినెంట్ కోసం ఈనెల 27, 28న చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య కోరారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సమ్మె నోటీసును ఇన్‌చార్జి ఎంపీడీవో బండి ప్రదీప్‌కుమార్ అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్, చందుర్తి పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు మామిడి నరేశ్, ఉపాధ్యక్షుడు వాసం కిరణ్ కుమార్, కోశాధికారి కొమ్ము చరణ్, సభ్యులు లక్కె బాబు, మేడికాల వినోద్, బి.లక్ష్మీ, ఎం.దేవయ్య, ఎస్.వజ్రవ్వ, దేవవ్వ, మెరుగు దేవ్వ, రాజవ్వ, దేవవ్వ, గుడిసే మధు, మంద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, రమేశ్ చంద్ర మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ తరలివెళ్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని వాపోయారు. జీపీ కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని, పని భద్రత కల్పించి ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని కోరారు. జీపీ కార్మికులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని, పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాత నర్సయ్య,నగేష్,లక్ష్మన్,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానశాస్త్రంపై శ్రద్ధ చూపాలి



విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో జగన్మోహన్‌రెడ్డి

సిరిసిల్ల ఎడ్యుకేషన్: విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలు పెంచుకునేందుకు విజ్ఞానశాస్త్రంపై శ్రద్ధ చూపాలని డీఈవో జగన్మోహన్‌రెడ్డి సూచించారు. తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభ పోటీలను సిరిసిల్లలోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి భావిశాస్త్రవేత్తలు తయారవుతారన్నారు. జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య మాట్లాడుతూ బయోసైన్స్ టాలెంట్‌టెస్ట్‌లో విద్యార్థులు ముందుగా పాఠశాల స్థాయిలో ప్రథమస్థాయిలో నిలిచి అక్కడి నుంచి మండలస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. తెలుగు మీడియంలో రహీన ప్రథమస్థానం, నందిని ద్వితీయ స్థానాల్లో నిలిచారు. నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో డి.రేవంత్ ప్రథమ, బి.ప్రఫుల్‌కుమార్ ద్వితీయ, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో శ్రీనిత్య ప్రథమ, జాహ్నవి ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

### దాబా హోటల్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి

ఎల్లారెడ్డిపేట బండలింగంపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న దాబా హోటల్‌పై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం దాడిచేశారు. దాబాలో అక్రమంగా నిల్వచేసిన రూ.67వేల విలువ గల మద్యాన్ని సీజ్ చేశారు. నిర్వాహకుడిపై కేసునమోదు చేశారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సదన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నారన్నా సమచారంతో తనిఖీలు నిర్వహించామన్నారు. దాబా హోటల్ నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన కేసారి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. టాస్క్‌ఫోర్స్ పీఎస్సై లక్ష్మణ్, సిబ్బంది తిరుపతి, రాజేశ్, పోలీసులు పాల్గొన్నారు.

### రాజన్న కోడెలపై స్పష్టత ఇవ్వాలి

వేములవాడ: వేములవాడ రాజన్నకు కోడెమొక్కు ద్వారా ఏటా రూ. 22 కోట్ల ఆదాయం వస్తున్నా వాటి సంరక్షణ కరువైందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంత్రి కొండాసురేఖ సిఫారసు చేసిన కోడెల పంపిణీ సక్రమమా కాదా, దీనిపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మ నర్సింహారావుపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఇక్కడ వెంగళ శ్రీకాంత్‌గౌడ్, మహేందర్, శ్రీనివాస్, రాజు, ఎస్.కె పర్వేజ్, మంతే సందీప్, దురిశెట్టి ప్రేమ్‌చారి, రాజశేఖర్, ఎండీ రఫిక్, సాయి, హరీశ్, సంధ్యారాణి, రాకేశ్ తదితరులున్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్‌లో పలువురుకి మంజూ రైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చెట్టిపల్లి బాలయ్య, సానవేణి రాజయ్య, పవన్‌రెడ్డి, నాగరాజు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.